మెయిన్

# టీ-మీడియా

సామాజికం.. ప్రజల పక్షం...

సంపుటి : 8
సంచిక : 196
పేజీలు : 3

శనివారం 14 ఫిబ్రవరి, 2026

GSTIN:36FDKPS1308P1ZX | Digital, tmedia.net.in

ఎడిటర్ : శనగపాటి మురళీకృష్ణ

## ప్రియాంక గాంధీతో సీఎం రేవంత్ రెడ్డి భేటీ



**టీ మీడియా ,ఫిబ్రవరి 13,ఢిల్లీ బ్యూరో :**
ముస్సిపల్ ఎన్నికల్లో విజయంపై ప్రియాంక అభినందనలు..ఏఐసీసీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఎంపీ ప్రియాంక గాంధీతో సీఎం రేవంత్ రెడ్డి భేటీ అయ్యారు. ఢిల్లీలో శుక్రవారం ( ఫిబ్రవరి 13 ) సాయంత్రం జరిగిన ఈ భేటీలో తెలంగాణ ముస్సిపల్ ఎన్నికల ఫలితాలపై చర్చ జరిగినట్లు సమాచారం. ముస్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఘన విజయం సాధించడంపై ప్రియాంక గాంధీ హర్షం వ్యక్తం చేసినట్లు సమాచారం.సీఎం రేవంత్ ను ప్రియాంక ప్రత్యేక్యంగా అభినందించినట్లు సమాచారం. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలతో ప్రజలు సంతృప్తిగా ఉన్నారు కాబట్టే.. కాంగ్రెస్ పార్టీకి ఘన విజయం కట్టబెట్టారని ప్రియాంక గాంధీకి తెలియజేశారు సీఎం రేవంత్.



## ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకుంటాం

- కాంగ్రెస్ కార్యకర్తలకు ఈ విజయం అంకితం
- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి


**టీ మీడియా, ఫిబ్రవరి 13,హైదరాబాద్:**
తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 116 మున్సిపాలిటీలు, ఏడు మున్సిపల్ కార్పొరేషన్ల పరిధిలో జరిగిన ఎన్నికల్లో అత్యధిక స్థానాలలో కాంగ్రెస్ పార్టీకి అఖండ విజయాన్ని కట్టబెట్టిన రాష్ట్ర ప్రజలకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిహృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. ఈ విజయం లక్షలాది కాంగ్రెస్ కార్యకర్తల శ్రమ ఫలితం అన్నారు. పార్టీ పట్ల వారికి ఉన్న అనంతమైన అభిమానానికి నిదర్శనమని కొనియాడారు. భుజాలు కాయలు కాసేలా పార్టీ జెండాను మోసి, ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లిన ప్రతి కార్యకర్తకు ఈ విజయం అంకితం చేస్తున్నట్లు రేవంత్ రెడ్డి తెలిపారు. అదేవిధంగా రాష్ట్రంలో రెండేళ్ల ప్రజాపాలన, పేద – మధ్య తరగతి ప్రజల సంక్షేమం, ప్రపంచ స్థాయి ప్రణాళికలు, కార్యాచరణతో ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలకు ప్రజలు ఈ తీర్పు ద్వారా తమ సంపూర్ణ ఆమోదం తెలిపారని చెప్పారు. ఈ విజయం తమ బాధ్యతను మరింత పెంచిందన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర అభివృద్ధి, ప్రజల సంక్షేమం, పారదర్శక పాలనకు పునరంకితమవుతూ భవిష్యత్ లో ప్రతి మున్సిపాలిటీ, మున్సిపల్ కార్పొరేషన్ లను గొప్పగా అభివృద్ధి చేసి ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకుంటామని సీఎం రేవంత్ ఎక్స్ పోస్టులో వెల్లడించారు.


# మున్సిపల్ పోరులో 'హస్తం' హవా

## 88 కాంగ్రెస్ కైవసం

- హంగ్ వచ్చిన చోట్ల స్వతంత్రుల కోసం ప్రయత్నాలు

**టీ మీడియా, ఫిబ్రవరి 13,హైదరాబాద్ బ్యూరో :**
సార్వత్రిక సమరాన్ని తలపించిన తెలంగాణ మున్సిపల్ ఎన్నికల్లో అధికార కాంగ్రెస్ పార్టీ తిరుగులేని ఆధిపత్యాన్ని చాటుకుంది. రాష్ట్రవ్యాప్తంగా జరిగిన మున్సిపల్ పోరులో 'హస్తం' పార్టీ ప్రభంజనం సృష్టించింది. మొత్తం 116 మున్సిపాలిటీలకు గాను ఏకంగా 88మున్సిపాలిటీల్లో కాంగ్రెస్ పాగా వేసింది. ఎన్నికల నోటిఫికేషన్ వచ్చినప్పటి నుండి ధీమాగా ఉన్న కాంగ్రెస్ నేతలు, తాము ఆశించిన 85-90 స్థానాల లక్ష్యాన్ని సునాయాసంగా చేరుకున్నారు. రాష్ట్రవ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ కార్యాలయాల వద్ద పండుగ వాతావరణం నెలకొంది. బాణసంచా కాల్చుతూ, మిఠాయిలు పంచుకుంటూ కార్యకర్తలు సంబరాలు చేసుకుంటున్నారు బీఆర్ఎస్ 15మున్సిపాలిటీలను గెలుచుకుంది. ఫార్వర్డ్? బ్లాక్? వడ్డేపల్లి మున్సిపాలిటీని సొంతం చేసుకుంది. ఇండింపెండెంట్లతో . 36 మున్సిపాలిటీల్లో హంగ్ ఏర్పడింది.





**ఏ పార్టీకి.. ఏ మున్సిపాలిటీ**
కాంగ్రెస్ : నేరేడుచర్ల, హుజూర్నగర్, హాలియా, కోదాడ, సూర్యాపేట, నందికొండ, చండూరు, చిట్యాల, భూత్పురు, ధర్మపురి, భీమ్?గల్, బిచ్కుంద, బాన్సువాడ, ఎల్లారెడ్డి, చొప్పదండి, సుల్తానాబాద్, చెన్నూరు, మంథని, హుస్నాబాద్, మరిపెడ, డోర్నకల్, నారాయణఖేడ్, సంగారెడ్డి, ఆందోలు-జోగిపేట, సదాశివపేట, రామాయంపేట, హుజూరాబాద్, కొల్లాపూర్, మద్దూరు, పెబ్బేరు, స్టేషన్ ఘన్?పూర్, మధిర, అశ్వారావు పేట, ఇల్లెందు, ములుగు, ఆత్మకూరు, కల్వకుర్తి, వైరా, కల్లూరు, పరకాల, సత్తుపల్లి, ఆలేరు, యాదగిరి గుట్ట, నాగర్?కర్నూలు, మిర్యాలగూడ, మక్తల్, కోస్గి, ఆర్మూర్, పెద్దపల్లి, చేవెళ్ల, శంకర్?పల్లి, షాద్?నగర్, కొడంగల్, కొత్తకోట, మోత్కురు, ఏదులాపురం,



లక్సెట్టిపేట, చౌటుప్పల్, భువనగిరి, నిర్మల్, నర్సంపేట, భూపాలపల్లి, కోరుట్ల, తాండూరు. బీఆర్ఎస్ : గడ్డిపోతారం, గుమ్మడిదల, అయిజ, ఇబ్రహీంపట్నం, తొర్రూర్, చేర్యాల, తిరుమలగిరి, ఆమన్గల్, మూడు చింతలపల్లి, సిరిసిల్ల, తూప్రాన్, దుబ్బాక, గజ్వేల్. బీజేపీ : మున్సిపాలిటీ ఖాతా తెరవలేదు, వార్డులు మాత్రమే గెలిచారు.

**ఫార్వర్డ్ బ్లాక్**
జోగులాంబ గద్వాల జిల్లా వడ్డేపల్లి మున్సిపాలిటీని ఫార్వర్డ్ బ్లాక్(సింహం గుర్తు) కైవసం చేసుకుంది. మొత్తం 10 వార్డుల్లో ఎనిమిది చోట్ల ఫార్వర్డ్ బ్లాక్ తరపున బరిలోకి దిగిన అభ్యర్థులు జయకేతనం ఎగురవేశారు.

మిగతా 3లో..

## ఏపీ బడ్జెట్‌లో ప్రజలకు శుభవార్త

- పథకాలకు ప్రత్యేక నిధులు

**టీ మీడియా, ఫిబ్రవరి 13, అమరావతి బ్యూరో:**
ఫిబ్రవరి 14న ఏపీ ప్రభుత్వం అసెంబ్లీలో బడ్జెట్ ప్రవేశపెట్టనుంది. ఇప్పటికే 2026-27 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన బడ్జెట్ రూపుదిద్దుకోగా.. శనివారం ఉదయం 10 గంటలకు ఆర్థికశాఖ మంత్రి పయ్యావుల కేశవ్ అసెంబ్లీలో బడ్జెట్ ప్రవేశపెట్టనున్నారు. బడ్జెట్ కోసం రాష్ట్ర ప్రజలందరూ ఎదురుచూస్తున్నారు. ప్రభుత్వ పథకాలు, అభివృద్ధి పనులకు సంబంధించి ఎలాంటి నిర్ణయాలు ఉంటాయనేది చర్చనీయాంశంగా మారింది. కొత్త పథకాలు కూడా ఈ బడ్జెట్‌లో ఉండనున్నట్లు తెలుస్తోంది. మొత్తం రూ. 3.35 లక్షల కోట్ల నుంచి రూ. 3.48 లక్షల మంది బడ్జెట్ ఉండొచ్చుని తెలుస్తోంది.



**అమరావతికి భారీగా నిధులు**
ఇప్పటికే ఏపీ బడ్జెట్ సమావేశాలు ప్రారంభమయ్యా. రాష్ట్ర గవర్నర్ ప్రసంగంతో బడ్జెట్ సమావేశాలు ప్రారంభమయ్యాయి. బడ్జెట్‌పై ఇప్పటికే కసరత్తు పూర్తవ్వగా.. ఏయే శాఖకు ఎంత నిధులు కేటాయించాలనే దానిపై మంత్రులతో పయ్యావుల కేశవ్ వరుస సమావేశాలు నిర్వహించారు. ఏయే శాఖకు బడ్జెట్‌లో ప్రాధాన్యత ఇవ్వాలనే దానిపై చర్చలు జరిపారు. అనంతరం శాఖల వారీగా ప్రతిపాదనలు సిద్ధం చేశారు. సంక్షేమ పథకాలతో పాటు అభివృద్ధి సమానంగా ఉండేలా బడ్జెట్‌లో కేటాయింపులు జరిపినట్లు సమాచారం. ఇరిగేషన్ ప్రాజెక్టులకు ఈ సారి బడ్జెట్‌లో అత్యధిక కేటాయింపులు ఉంటాయని తెలుస్తోంది. అలాగే పోలవరం, అమరావతికి భారీగా నిధులు సమకూర్చనున్నారు. ఇక రాయలసీమ-ఉత్తరాంధ్రలోని అభివృద్ధి ప్రాజెక్టులకు నిధుల కేటాయింపు పెద్ద మొత్తంలో ఉండనుంది.

**పథకాలకు ప్రత్యేక నిధులు**
ఇక ఈ బడ్జెట్‌లో సంక్షేమ పథకాలకు కూడా ప్రత్యేక నిధులు కేటాయించనున్నారు. దీపం 2.0తో పాటు స్త్రీశక్తి, అన్నదాత సుఖీభవ, తల్లికి వందనం, ఎన్టీఆర్ భరోసా, మిగతా సంక్షేమ పథకాలకు భారీగా నిధులు మంజూరు చేయనున్నారు. అటు పారిశ్రామిక రంగాన్ని రాష్ట్రంలో ప్రోత్సహించేందుకు ప్రత్యేక నిధులు కేటాయించనున్నట్లు తెలుస్తోంది. ఇక రాష్ట్రంలో నూతన రోడ్లు, రోడ్ల అభివృద్ధిపై కూడా బడ్జెట్‌లో ప్రాధాన్యత ఇవ్వనున్నారు. కొత్త రోడ్ల నిర్మాణం, పాత హోలస్ రోడ్డకు నిధులు ఇవ్వనున్నారని సమాచారం. ఇక హార్టికల్చర్, లాజిస్టిక్స్ సెక్టార్ అభివృద్ధికి ప్రత్యేక నిధులు ఉండనున్నాయి. అటు జల జీవన్ మిషన్ పథకానికి కూడా ప్రత్యేక నిధులు ఉంటాయని ప్రభుత్వ వర్గాలు చెబుతున్నాయి. కాగా బడ్జెట్ కసరత్తుపై సీఎం చంద్రబాబు ఇప్పటికే అన్ని శాఖల అధికారులతో చర్చలు జరిపారు. అన్ని శాఖల ఉన్నతాధికారులతో సమీక్షా సమావేశాలు నిర్వహించారు. అన్ని శాఖల నుంచి వచ్చిన ప్రతిపాదనల ఆధారంగా బడ్జెట్‌ను రూపొందించారు. సంక్షేమ పథకాలే కాకుండా రాష్ట్రాన్ని అభివృద్ధి దిశగా తీసుకెళ్లాలనే ఉద్దేశంతో ప్రభుత్వం ముందుకెళ్తుంది. దీంతో బడ్జెట్‌లో అభివృద్ధి పనులకు భారీగా నిధులు ఉండనున్నాయని తెలుస్తోంది.



## హీరో విజయ్ ర్యాలీలో విషాదం

- కార్యకర్త మృతితో ఆసుపత్రి వద్ద ఉద్రిక్తత

**టీ మీడియా, ఫిబ్రవరి 13,సేలం :**
తమిళనాడులోని సేలంలో తమిళగ వెట్రీ కజగం పార్టీ చీఫ్ విజయ్ నిర్వహించిన ఎన్నికల ర్యాలీలో ఓ చేదు ఘటన జరిగింది. ఈ క్రమంలో ఆసుపత్రి వద్ద పోలీసులు, జర్నలిస్టులు, పార్టీ కార్యకర్తల మధ్య తీవ్ర ఘర్షణ చెలరేగింది. సేలంకు చెందిన సూరజ్ అనే కార్యకర్త హీరో విజయ్ ర్యాలీకి హాజరయ్యాడు. సభ జరుగుతుండగా ఆయన ఒక్కసారిగా కుప్పకూలిపోయారు. వెంటనే ఆసుపత్రికి తరలించగా, అప్పటికే ఆయన గుండెపోటుతో మరణించినట్లు డాక్టర్లు ప్రకటించారు. సూరజ్‌కు భార్య, ఒక కూతురు ఉంది. ఈ వార్తను కవర్ చేయడానికి వెళ్లిన జర్నలిస్టులపై టీవీకే కార్యకర్తలు దాడికి ప్రయత్నించడంతో ఆసుపత్రి బయట తీవ్ర ఘర్షణ మొదలైంది. తరువాత పరిస్థితి ఉద్రిక్తంగా మారడంతో పోలీసులు రంగ ప్రవేశం చేశారుగతంలో కరూర్‌లో జరిగిన విజయ్ ర్యాలీలో తొక్కిసలాట వల్ల 40 మందికి పైగా చనిపోయారు. ఆ చేదు అనుభవంతో ఈసారి కేవలం 4,998 మందికి మాత్రమే అనుమతి ఇచ్చారు. అలాగే క్యూఆర్ కోడ్ ఉన్న పాస్‌లు ఉంటేనే లోపలికి పంపారు. ఎన్నికల ర్యాలీ సందర్భంగా విజయ్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి ఎం.కె. స్టాలిన్ ప్రభుత్వంపై విమర్శలు కురిపించారు. మిగతా పార్టీలకు ర్యాలీలకు వెంటనే అనుమతి ఇస్తున్నారు, కానీ మా పార్టీకి మాత్రం అడ్డంకులు సృష్టిస్తున్నారు. నేను ఇక్కడికి కేవలం ఓట్లు అడగడానికి రాలేదు.. మాకు జరుగుతున్న అన్యాయంపై పోరాడటానికి వచ్చాను అని అన్నారు.

## నాపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటా

- ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు

**టీ మీడియా, ఫిబ్రవరి 13,మంథని:**
ఈ మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి అఖండ విజయాన్ని అందించి, నాపై నమ్మకం ఉంచిన మంథని మున్సిపల్ ప్రజలకు పేరుపేరున రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు కృతజ్ఞతలు తెలిపారు. నాపై మీరు ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా ఇక అభివృద్ధి అంటే కేవలం మాటల్లో కాకుండా, మీ కళ్ల ముందు కనిపించే మార్పులో చూపిస్తానని మంత్రి తెలిపారు. మీ అందరి సహకారంతో మంథని మున్సిపాలిటీని అన్ని రంగాల్లోనూ అభివృద్ధి చేసేందుకు శాయశక్తులా కృషి చేస్తానని, ఈ గెలుపునకు అహర్నిశలు కృషి చేసిన నా కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులకు నాయకులకు పేరుపేరునా మంత్రి ధన్యవాదాలు తెలిపారు. విజయగర్వంతో కాకుండా, ఇక బాధ్యతతో మీ సేవలో నిరంతరం ఉంటామని శ్రీధర్ బాబు మంథని పట్టణ ప్రజలకు హామీ ఇచ్చారు.



## 75 శాతం మున్సిపాలిటీలు కాంగ్రెస్ కైవసం

- పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్

3లో..

## లోక్‌సభ, రాజ్యసభ వాయిదా

- మళ్లీ మార్చి 9న ప్రారంభం

**టీ మీడియా ,ఫిబ్రవరి 13,ఢిల్లీ బ్యూరో :**
పార్లమెంట్ బడ్జెట్ సమావేశాల తొలి దశ శుక్రవారంతో ముగిసింది. మూడు వారాల విరామం తర్వాత మళ్లీ బడ్జెట్ సమావేశాలు మార్చి 9న ప్రారంభం కానున్నాయి. ఈ సమావేశాల్లో కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ బడ్జెట్‌ను ప్రవేశపెట్టారు. అనంతరం బడ్జెట్‌పై రాజ్యసభ, లోక్‌సభలో వాడీవేడీగా చర్చలు జరిగాయి. భారత్-యూఎస్ ట్రేడ్ డీల్, ప్రచురితం కాని ఆర్మీ మాజీ ఆర్మీ చీఫ్ ఎంఎం నరవణె రాసిన పుస్తకంలోని అంశాలను లోక్‌సభలో రాహుల్ గాంధీ ప్రస్తావించడం వంటి విషయాలు దిగువ సభను కుదిపేశాయి. రాజ్యసభ శుక్రవారం ఉదయం 11 గంటలకు ప్రారంభమైంది. మధ్యాహ్నం ఒంటి గంట వరకు ఎగువ సభలో జీరో, క్వశ్చన్ అవర్ నడిచాయి. ఆ తర్వాత రాజ్యసభ మార్చి 9కి వాయిదా పడింది. అలాగే లోక్‌సభ 11 గంటలకు ప్రారంభం కాగానే ఎప్‌స్టీన్ ఫైల్స్ అంశం లోక్‌సభను కుదిపేసింది. ఎప్‌స్టీన్‌తో సంబంధాలు ఉన్నట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న కేంద్రమంత్రి హర్దీప్ సింగ్ పూరీ రాజీనామా చేయాలని విపక్ష సభ్యులు సభలో నినాదాలు చేశారు. ఈ క్రమంలో లోక్‌సభలో గందరగోళం నెలకొంది. దీంతో సభను మధ్యాహ్నం 12 గంటలకు వాయిదా వేశారు. ఆ తర్వాత దిగువ సభ కూడా మార్చి 9కి వాయిదా పడింది.



**కేంద్రమంత్రి హర్దీప్ సింగ్ పూరీ రాజీనామాకు డిమాండ్**
అలాగే పార్లమెంటు భవన సముదాయంలోని మకర్‌ద్వార్ వెలుపల కేంద్ర మంత్రి హర్దీప్ సింగ్

మిగతా 3లో..

## స్టాలిన్ సంక్షేమ అస్త్రం

- ఒక్కో మహిళల ఖాతాలో రూ.5,000 జమ

**టీ మీడియా, ఫిబ్రవరి 13,చెన్నయ్ :**
తమిళనాడులో అసెంబ్లీ ఎన్నికలు దగ్గరపడుతున్న వేళ అధికార పార్టీ డీఎంకే సంక్షేమ అస్త్రాన్ని ప్రయోగించింది. మహిళా ఓటర్లను లక్ష్యంగా చేసుకుని ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్? కీలక నిర్ణయం తీసుకున్నారు. రాష్ట్రవ్యాప్తంగా అమలవుతున్న కళైంజర్ మహిళా హక్కుల పథకం కింద లబ్ధి పొందుతున్న 1.31 కోట్ల మంది మహిళల బ్యాంక్ ఖాతాల్లో ఒక్కొరికి రూ. 5,000 చొప్పున నేరుగా జమ చేయించారు.



**మొత్తం ఖర్చు ఎంతంటే?** ప్రభుత్వం విడుదల చేసిన వివరాల ప్రకారం- ఫిబ్రవరి,

3లో..

# ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో రెబల్స్‌కే అధికారం




- **6 మున్సిపాలిటీల్లో హంగ్**

**టీ మీడియా ,ఫిబ్రవరి 13, ఆదిలాబాద్ :**

ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా వ్యాప్తంగా పురపోరులో మిశ్రమ ఫలితాలే ఎక్కువ వచ్చాయి. ఉమ్మడి జిల్లాలో 10 మున్సిపాలిటీలు ఉండగా నిర్మల్, చెన్నూరు, లక్షెట్టిపేట్ మున్సిపాలిటీల్లో కాంగ్రెస్ సత్తా చాటింది. ఆదిలాబాద్ మున్సిపాలిటీని బీజేపీ కైవసం చేసుకుంది. ఆసిఫాబాద్, కాగజ్ నగర్, క్యాతనపల్లి, బెల్లంపల్లి, భైంసా, ఖానాపూర్?లో ఏ పార్టీకి మ్యాజిక్ ఫిగర్ దక్కలేదు.

**భైంసాలో రెబల్స్ హవా**

ఆదిలాబాద్ మున్సిపాలిటీలో బీజేపీ పట్టు నిలుపుకుంది.మట్నత్తం 49 వార్డులకు గాను బీజేపీ 21 స్థానాల్లో విజయభేరీ మోగించింది. 11 కాంగ్రెస్, 6 బీఆర్?ఎస్? గెలుచుకోగా 11 వార్డులను స్వతంత్ర అభ్యర్థులు కైవసం చేసుకున్నారు. దీంతో ఇక్కడి స్థానం కషాయజెండా ఖాతాలో పడింది. నిర్మల్ జిల్లాలోని నిర్మల్? మున్సిపాలిటీ కాంగ్రెస్ పరమైంది. ఇక్కడ 42 స్థానాలకు గాను 24 స్థానాల్లో అధికార పార్టీ అభ్యర్థులు గెలుపొందారు. బీజేపీ 13, బీఆర్ఎస్ 2 స్థానాలతో సరిపెట్టుకున్నాయి. స్వతంత్రులు 3 చోట్ల గెలిచారు. భైంసా మున్సిపాలిటీలో రెబల్స్ హవా నడిచింది. పార్టీ టికెట్ ఇవ్వనివారు స్వతంత్రులుగా పోటీ చేసి ఏకంగా 19 వార్డుల్లో గెలుపొందారు. ఇక్కడ కాంగ్రెస్ పార్టీ ఒక్క వార్డుతోనే సరిపెట్టుకుంది. 6 వార్డుల్లో బీజేపీ విజయం సాధించింది. ఖానాపూర్ మున్సిపాలిటీలో ఎవరికి స్పష్టమైన మెజార్టీ రాలేదు. 12 వార్డులకు గాను కాంగ్రెస్ 3, బీఆర్?ఎస్?, బీజేపీ చెరో 4 స్థానాల్లో విజయం సాధించాయి. ఒక స్వతంత్ర్య అభ్యర్థి కూడా గెలుపొందారు.

**ఆసిఫాబాద్ జిల్లాలో హంగ్**

కుమురంభీం ఆసిఫాబాద్ జిల్లా ఆసిఫాబాద్ మున్సిపాలిటీలో ఏ పార్టీకి మ్యాజిక్ ఫిగర్ దక్కలేదు. మట్నత్తం 20 వార్డుల్లో బీఆర్?ఎస్? 9, కాంగ్రెస్ 7, ఇతరులు 4 చోట్ల గెలుపొందారు. కాగజ్‌నగర్ మున్సిపాలిటీలో ఏ పార్టీకి మ్యాజిక్ ఫిగర్ దక్కలేదు. మట్నత్తం 30 వార్డులకు గాను కాంగ్రెస్, బీఆర్?ఎస్ చెరో? 10 స్థానాలతో సరిపెట్టుకున్నారు. ఇక్కడ 5 వార్డుల్లో బీజేపీ, ఇతరులు 5 వార్డులను గెలుపొందారు.

**2 చోట్ల హంగ్**

మంచిర్యాల జిల్లాలో 4 మున్సిపాలిటీలు ఉండగా మిశ్రమ ఫలితాలు వెలువడ్డాయి. బెల్లంపల్లి మున్సిపాలిటీలో 34 వార్డులు ఉండగా, అందులో 14 వార్డులను కాంగ్రెస్, 14 బీఆర్?ఎస్? గెలుచుకొని హంగ్ ఫలితాలు సాధించాయి. ఒక స్థానంలో బీజేపీ, స్వతంత్రులు 5 వార్డుల్లో గెలుపొందారు. చెన్నూరు మున్సిపాలిటీ కాంగ్రెస్ ఖాతాలో పడింది. 18 వార్డుల్లో పదకొండు కాంగ్రెస్, 4 బీఆర్ఎస్? , 2 బీజేపీ, ఇతరులు ఒక వార్డును గెలుపొందారు. క్యాతనపల్లి మున్సిపాలిటీలో మ్యాజిక్ ఫిగర్ ఏ పార్టీకి దక్కలేదు. 22 వార్డుల్లో కాంగ్రెస్ 7, బీఆర్?ఎస్? 10, ఒక బీజేపీ, ఇతరులు 4 వార్డులు గెలుచుకున్నారు. లక్షెట్టిపేట్ పురపోరులో కాంగ్రెస్ సత్తా చాటింది. మట్నత్తం 15 వార్డులకు గాను 11 వార్డుల్లో కాంగ్రెస్ గెలుపొందింది. 3 వార్డులను బీఆర్?ఎస్? గెలుచుకోగా ఒక వార్డును బీజేపీ కైవసం చేసుకుంది.

# ధర్మపురిలో కాంగ్రెస్ క్లీన్ స్వీప్





- **15కు 15 వార్డులు కైవసం**

**టి మీడియా,ఫిబ్రవరి 14,ధర్మపురి:**

జగిత్యాల జిల్లాలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన ధర్మపురి మున్సిపాలిటీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ప్రభంజనం సృష్టించింది. మొత్తం 15 వార్డులకు జరిగిన ఎన్నికల్లో అన్ని స్థానాలను కాంగ్రెస్ కైవసం చేసుకొని, మున్సిపాలిటీపై ఏకపక్షంగా జెండా ఎగురవేసింది.రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ఇలాకాలో కాంగ్రెస్ అభ్యర్థులు ఘన విజయం సాధించడంతో ఆ పార్టీ శ్రేణుల్లో ఉత్సాహం ఉప్పొంగుతోంది.కుప్పకూలిన బీఆర్ఎస్ కోటగతంలో ఇక్కడ నుండి ప్రాతినిధ్యం వహించిన మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ హయాంలో బలమైన పట్టున్న బీఆర్ఎస్,ఈ ఎన్నికల్లో కనీసం పోటీ కూడా ఇవ్వలేని పరిస్థితి నెలకొంది.ప్రధాన ప్రతిపక్షంగా ఉన్న బీ ఆ ర్ ఎ స్ అ భ్య ర్థు లు ఒ క్క స్థానంలోకూడావిజయం సాధించలేక పోవడం రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశమైంది. అడ్లూరి లక్ష్మణ్ కుమార్ నాయకత్వంపై నమ్మకంతోనే ప్రజలు ఈ ఏకపక్ష తీర్పునిచ్చారని కాంగ్రెస్ నాయకులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.



**గెలిచిన అభ్యర్థులవివరాలు:** మున్సిపాలిటీలోని మొత్తం 15 వార్డుల్లో విజయం సాధించిన కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల జాబితా:వార్డు సంఖ్య,అభ్యర్థి పేరు పార్టీ 1వ వార్డు అయ్యోరి వేణు గోపాల్,2వ వార్డు సంగనబట్ల సంతోషి,3వ వార్డు ఇందారపు రామయ్య,4వ వార్డ్ కొమురేల్లి పవన్ కుమార్,5వ వార్డ్ వేములనాగలక్ష్మి,6,ముడుసుల ప్రశాంత్,7వ వార్డ్ వాంకుడోత్ విజయ్ బాబు,8వ వార్డ్ జంజీరిజానీ సువర్ణ,9వార్డ్ వీరవేణి నాగలక్ష్మి,10వ వార్డ్ సంగీ ఆనంద్,11వ వార్డ్ జక్కు పద్మ,12,చుక్క సంధ్య, 13వ వార్డ్ చిపిరిశెట్టి రాజేష్,14వ వార్డ్ వేముల రమాదేవి,15,వార్డ్ ఒజ్జల లక్ష్మణ్,విజయం ఖాయం కావడంతో ధర్మపురి పట్టణంలో కాంగ్రెస్ కార్యకర్తలు బాణసంచా కాల్చి,స్వీట్లు పంచి సంబరాలు జరుపుకున్నారు.

# పాసు లేకుండా కౌంటింగ్ హాల్లోకి ఎమ్మెల్యే వినోద్

- **బీఆర్ఎస్ శ్రేణులు ఆందోళన**

**టీ మీడియా, ఫిబ్రవరి 13,బెల్లంపల్లి:**




మంచిర్యాల జిల్లా బెల్లంపల్లిలో కౌంటింగ్ హాల్లో ఎమ్మెల్యే అనుమతి లేకుండా పోవడంపై కలకలం రేపింది. అక్కడే ఉన్న బీఆర్ఎస్ అభ్యర్థులు ఎమ్మెల్యే రాకపై అభ్యంతరం చెపుతూ గొడవకు దిగారు. ఎమ్మెల్యే గడ్డం వినోద్ కౌంటింగ్ కేంద్రంలోకి రావడానికి ఎలా అనుమతి ఇచ్చారని బీఆర్ఎస్ కాండేట్లు,ఏజెంట్లు వాగ్వాదానికి దిగారు. అధికార పార్టీకి ఎన్నికల అధికారులు వత్తాసు పలుకుతున్నారని ఆరోపించారు. ఎమ్మెల్యే గడ్డం వినోద్ నేరుగా కౌంటింగ్ ఎదుటకు వచ్చి రిసెప్షన్ వేదిక వద్ద కూర్చున్నారు.గమనించిన బిఆర్ఎస్ శ్రేణులు ఎమ్మెల్యేతో ఎలా వచ్చారని వాగ్వాదం చేశారు. తమ మాజీ ఎమ్మెల్యే దుర్గం చిన్నాయన లోనికి అనుమతి నిరాకరించిన అధికారులు, ఎమ్మెల్యేను ఎలా సమ్మతించారని అధికారులతో వాగ్వాదానికి దిగారు. బీఆర్ఎస్ కాండేట్ బత్తుల అనిత ఏజెంటు మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ బత్తుల సుదర్శన్, బీఆర్ఎస్ అభ్యర్థి తాండ్ర రామకృష్ణ గొడవకు దిగారు. అక్కడే ఉన్న కాంగ్రెస్ ఏజెంట్లు ముచ్చర్ల మల్లయ్య లతో బీ ఆర్ఎస్ లీడర్లతో వాగ్వాదం ఉద్రిక్తతకు నెలకొంది.అక్కడే ఉన్న బెల్లంపల్లి ఏసీ పీ రవికుమార్ ఇరువర్గాలను శాంతింప చేశారు. గొడవను సద్దుమణించారు. కౌంటింగ్ ముగిసిన తర్వాత ఎమ్మెల్యే లోనికి రావడంతో కౌంటింగ్ హాల్లో ఒక్కసారి అలజడి రేగింది. ఈ ఘటనకు వ్యతిరేకంగా కౌంటింగ్ ముందు బీఆర్ఎస్ కార్యకర్తలు ఆందోళన చేశారు. ఒకసారి కౌంటింగ్ కేంద్రం వద్ద పరిస్థితి ఉద్భృతంగా ఉద్రిక్తంగా మారింది. ప్రశాంతంగా ముగిసిన కౌంటింగ్ ఎమ్మెల్యే గడ్డం వినోద్ కౌంటింగ్ కేంద్రంలోకి వెళ్లడంతో ఈ అపశృతి దొరిలింది. మొత్తానికి అయితే కౌంటింగ్ ప్రశాంతంగా ముగిసింది.

# మేం ప్రతిపక్షంగానే ఉంటాం

- **బీజేపీ అధ్యక్షుడు ఎన్. రాంచందర్ రావు**

**టీ మీడియా, ఫిబ్రవరి 13,హైదరాబాద్:**



తెలంగాణ మున్సిపల్ ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ గణనీయమైన సంఖ్యలో సీట్లు గెలుచుకోవడం ద్వారా తన స్థానాన్ని బలోపేతం చేసుకుందని బీజేపీ అధ్యక్షుడు ఎన్. రాంచందర్ రావు అన్నారు. హైదరాబాద్‌లో మీడియాతో మాట్లాడిన రాంచందర్ రావు, మున్సిపల్ ఎన్నికల్లో బీజేపీ ఇప్పటివరకు 250 వార్డులను గెలుచుకుందని, ఆరు మునిసిపాలిటీలలో ఏకైక అతిపెద్ద పార్టీగా అవతరిస్తోందన్నారు. కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్, నిజామాబాద్ మున్సిపల్ కార్పొరేషన్‌లను బీజేపీ కైవసం చేసుకుంటుందని విశ్వాసం వ్యక్తం చేశారు.నారాయణపేట, ఆదిలాబాద్, రాయికల్ మునిసిపాలిటీలలో ఎక్స్-అఫిషియో సభ్యులు, స్వతంత్రుల మద్దతుతో బిజెపి అభ్యర్థులు చైర్మన్లు ??అయ్యే అవకాశం ఉందని రాంచందర్ రావు తెలిపారు. "ఫలితాలు ఆశించిన విధంగానే ఉన్నాయి. కొన్ని జిల్లాల్లో తమకు ప్రోత్సాహకరమైన ఫలితాలు రాకపోయినా, వార్డులు, డివిజన్లతో సహా మొత్తం 350 సీట్లు గెలుస్తున్నాం" అని ఆయన పేర్కొన్నారు. బిజెపిని ఓడించడానికి కాంగ్రెస్, బిఆర్ఎస్, ఎఐఎంఐఎం అనేక చోట్ల కలిసి పనిచేశాయని రాంచందర్ రావు ఆరోపించారు. ఇది త్రిభుజాకార పోటీలలో పార్టీ పనితీరును ప్రభావితం చేసిందని పేర్కొన్నారు.ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని కొత్తగూడెంలో బిజెపి ఒక డివిజన్‌ను, అశ్వరావుపేటలో ఒక వార్డును గెలుచుకుందని చెప్పారు. అనేక మునిసిపాలిటీలలో హంగ్ తీర్పులు వచ్చాయని, అలాంటి సందర్భాలలో బిజెపి ఏ పార్టీకి మద్దతు ఇవ్వదని స్పష్టం చేశారు. అయితే, ఇతరులు తమకు మద్దతు ఇవ్వాలనుకుంటే, దానిని అంగీకరిస్తామన్నారు. పట్టణ ప్రాంతాల్లో బిజెపి బలపడిందని పేర్కొంటూ, తెలంగాణ ప్రజలు పార్టీపై నమ్మకం ఉంచారని, చివరికి రాష్ట్రంలో బిజెపి అధికారంలోకి వస్తుందని రామచందర్ రావు విశ్వాసం వ్యక్తం చేశారు.




# రామగుండం కార్పొరేషన్ కాంగ్రెస్ వశం

**టీ మీడియా ,ఫిబ్రవరి 13, రామగుండం :**

కార్పొరేషన్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ దుమ్మురేపింది. క్లియర్ కట్ మెజార్టీతో కార్పొరేషన్?ను హస్తగతం చేసుకున్నది. మొత్తం 60 డివిజన్లు ఉండగా.. కాంగ్రెస్ పార్టీ 38 డివిజన్లలో విజయం సాధించింది. భారీ మెజార్టీతో కాంగ్రెస్ విజయంతో.. రామగుండంలో సంబరాలు చేసుకున్నారు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, అభిమానులు.60 డివిజన్లలో కాంగ్రెస్ 38 స్థానాల్లో గెలుపొందగా..భారత రాష్ట్ర సమితి కేవలం 13 సీట్లకే పరిమితం అయ్యింది. ఏ దశలోనూ పోటీ ఇవ్వలేకపోయారు బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థులు. చాలా డివిజన్లలో భారీ తేడా ఓట్లతో ఓడిపోయారు బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థులు బీజేపీ పార్టీ కేవలం ఒకే ఒక్క డివిజన్ లో గెలిచింది.లి ఇండిపెండెంట్ అభ్యర్థి ఒక డివిజన్ లో గెలుపొందాడులి ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాపార్టీ అభ్యర్థులు.. 5 డివిజన్లలో విజయం సాధించారు. రామగుండం కార్పొరేషన్ లో కాంగ్రెస్ పార్టీ మేయర్ పీఠం దక్కించుకున్నది. భారీ విజయం తర్వాత రామగుండంలో కాంగ్రెస్ శ్రేణులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.



# మున్సిపాలిటీ పది స్థానాల్లో బిఆర్ఎస్

- **అధికార పార్టీని ఓడించిన ప్రజలు**

**టీ మీడియా, ఫిబ్రవరి 13, రామకృష్ణాపూర్:**

క్యాతనపల్లి మున్సిపాలిటీ ఎన్నికల ఫలితాలు శుక్రవారం 22 వార్డుల్లో గెలుపొందిన అభ్యర్థుల వివరాలు1 వార్డు కౌడగోని సాంబయ్యా సిపిఐ,2 వార్డు పుల్లూరు తిరుమల కాంగ్రెస్,3 వార్డు మంతెన మల్లమ్మ కాంగ్రెస్,4 వార్డు జంజీపల్లి శశి బిఆర్ఎస్,5 వార్డు దాముఖ శిరీష కాంగ్రెస్,6 వార్డు అభ్యర్థి మద్దెల శంకర్ సీపీఐ,7 వార్డు గుర్రం శ్రీనివాస్ స్వతంత్ర అభ్యర్థి,8 వార్డు ముని సీపీఐ,9 వార్డు బీమా మల్లేష్ కాంగ్రెస్,10 వార్డు వీణవంక శ్రీనివాస్ బిఆర్ఎస్,11 వార్డు భూమా గౌడ్ బిఆర్ఎస్,12 వార్డు గొపతి రాజమ్మ కాంగ్రెస్,13 వార్డు మంజుల బిఆర్ఎస్,14 వార్డు రాజశేఖర్ బిఆర్ఎస్,15 వార్డు రాన సతీష్ బిఆర్ఎస్,16 వార్డు కృపానందం బిఆర్ఎస్,17 వార్డు గోడిసెల సంధ్య రాణి బిఆర్ఎస్,18 వార్డు పల్లె శ్రీలత కాంగ్రెస్,19 వార్డు రంగ లక్ష్మీ బిఆర్ఎస్,20 వార్డు కొత్తూరు ప్రభాకర్ కాంగ్రెస్,21 వార్డు స్వర్ణలత బిఆర్ఎస్,22 వార్డు మిట్టపల్లి సరిత సిపిఐ,క్యాతనపల్లి మున్సిపాలిటీ లో బిఆర్ఎస్, సిపిఐ కూటమితో విజయం సాధించడంతో ఆర్కేపీలో గులాబి, సిపిఐ శ్రేణులు బానసంచకాల్చి, స్వీట్లు పంచుకుంటూ సంబరాలు చేసుకున్నాయి. గెలుపొందిన అభ్యర్థులందరూ పుర ప్రజలకు, కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలిపారు.

# చెన్నూర్ మున్సిపాలిటీ కౌన్సిలర్‌లు వీరే

**టీ మీడియా, ఫిబ్రవరి 13,చెన్నూర్:**



మంచిర్యాల జిల్లాలోని చెన్నూర్ మున్సిపాలిటీ పరిధిలోని 18 వార్డులకు 107 మంది అభ్యర్థులు కౌన్సిలర్ పదవీ కోసం పోటీ పడ్డారు. ఇందులో కాంగ్రెస్ నుంచి 18 మంది, బీఆర్ఎస్ నుంచి 18, బీజేపీ నుంచి 18, బీఎస్పీ నుంచి ఒకరు, సీపీఎం నుంచి ఒకరు, ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ (ఏఐఎఫ్బీ) నుంచి ఐదుగురు, సీపీఐ నుంచి ముగ్గురు, జనసేన నుంచి నలుగురు, ఆప్ నుంచి ఒకరు, ఇండిపెండెంట్లు 11 మంది అభ్యర్థులు పోటీపడ్డారు. శుక్ర వారం చెన్నూర్ మున్సిపాలిటీ పరిధిలోని అటవీశాఖ కార్యాలయం వెనుక ఉన్న ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో తొమ్మిది టేబుల్స్ ఏర్పాటు చేసి అదనపు సిబ్బందితో కలిపి పది మంది కౌంటింగ్ సూపర్ వైజర్లు, 20 మంది కౌంటింగ్ సహాయకులు కలిసి రెండు రౌండ్లలో ఓట్లను లెక్కించారు.

**విజయం సాధించిన కౌన్సిలర్లు వీరే...**

చెన్నూర్ మున్సిపాలిటీ పరిధిలోని 18 వార్డులలో మొదటి వార్డు కౌన్సిలర్ గా పూల స్రవంతి సతీష్ (స్వతంత్ర), రెండవ వార్డు కౌన్సిలర్ గా పెద్దింటి పద్మ శ్రీను (కాంగ్రెస్), మూడవ వార్డు కౌన్సిలర్ గా అంబటి శంకర్ (కాంగ్రెస్), నాలుగవ వార్డు కౌన్సిలర్ గా పెండ్యాల సాగర్ (కాంగ్రెస్), ఐదవ వార్డు కౌన్సిలర్ గా చెన్నూరి స్వప్న రాజేష్ (కాంగ్రెస్), ఆరవ వార్డు కౌన్సిలర్ గా నాయకపు వినయ్ (కాంగ్రెస్), ఏడవ వార్డు కౌన్సిలర్ గా కొప్పుల ప్రభాకర్ (బీఆర్ఎస్), ఎనిమిదవ వార్డు కౌన్సిలర్ గా సుంకరి శిరీష (కాంగ్రెస్), తొమ్మిదవ వార్డు కౌన్సిలర్ గా సుద్దపల్లి సునిత సుశీల్ (కాంగ్రెస్), పదవ వార్డు కౌన్సిలర్ గా గర్రెపల్లి శాంతారాణి వెంకట నర్సయ్య (బీజేపీ), 11వ వార్డు కౌన్సిలర్ గా ఇమ్రాన్ (బీఆర్ఎస్), 12వ వార్డు కౌన్సిలర్ గా ఎండీ నజ్వా (కాంగ్రెస్), 13వ వార్డు కౌన్సిలర్ గా మంత్రి లక్ష్మణ్ (కాంగ్రెస్), 14వ వార్డు కౌన్సిలర్ గా మేడ స్రవంతి (బీఆర్ఎస్), 15వ వార్డు కౌన్సిలర్ గా కొమ్మెర విజయలక్ష్మీ సమ్మయ్య (కాంగ్రెస్), 16వ వార్డు కౌన్సిలర్ గా ముత్యాల రాజేశ్వరి రవి గౌడ్ (బీఆర్ఎస్), 17వ వార్డు కౌన్సిలర్ గా ఎండీ అజీమోద్దీన్ (కాంగ్రెస్), 18వ వార్డు కౌన్సిలర్ గా ఏతం శివకృష్ణ (బీజేపీ)లు విజయం సాధించారు. మున్సిపాలిటీలోని 18 వార్డులకు కాంగ్రెస్ నుంచి 18 మంది పోటీ పడగా 11 మంది కౌన్సిలర్లుగా విజయం సాధించగా, బీఆర్ఎస్ నుంచి 18 మందికి నలుగురు, బీజేపీ నుంచి 18 మందికి ఇద్దరు, ఇండిపెండెంట్లు 38 మంది అభ్యర్థులు పోటీ చేయగా ఒక్కరు మాత్రమే విజయం సాధించారు. బీఎస్పీ, సీపీఎం, ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ (ఏఐఎఫ్బీ), జనసేన, సీపీఐ, ఆప్ పార్టీల నుంచి అందరు ఓటమి చవిచూడగా ఇండిపెండెంట్లు 37 మంది అభ్యర్థులు ఓడిపోయారు.



# మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభంజనం

**టీ మీడియా, ఫిబ్రవరి 13,సుల్తానాబాద్:**

పెద్దపల్లి జిల్లా సుల్తానాబాద్ మున్సిపాలిటీ నీ కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకుంది. కాంగ్రెస్ పార్టీ ప్రభంజనం సృష్టించింది, 01, వ వార్డు లోఈర్ల స్వరూప(కాంగ్రెస్),02 వ వార్డులో గాజుల రాజమల్లు ( కాంగ్రెస్), 03 వ వార్డు లో కందునూరి సమత (బీజేపీ), 04 వ వార్డులో బిరుదు కృష్ణ (కాంగ్రెస్),05 వ వార్డులో గరిగే శోభారాణి (కాంగ్రెస్),06వ వార్డు లో బాకం సాయి కిరణ్ (కాంగ్రెస్),07 వ వార్డు లో ఉట్ల వర ప్రదీప్ (కాంగ్రెస్), 08వ వార్డు లో చింతల రాజు (కాంగ్రెస్),09వ వార్డు లో టికే ప్రభాకర్ (కాంగ్రెస్), 10 వ వార్డు లో అంతటి పుష్పలత(కాంగ్రెస్),11వ వార్డులో కల్వల శంకరమ్మ (బి ఆర్ ఎస్),12 వ వార్డు లోఅమీరిశెట్టి శ్రావణి (ఏఐఎఫ్బిపి),13 వ వార్డు లో సిద్ధ తిరుపతి ( కాంగ్రెస్),14 వ వార్డు లో వేగోళం పద్మ (కాంగ్రెస్),15 వ వార్డులో గాదాసు మంజుల (కాంగ్రెస్) లు గెలుపొందారు.సుల్తానాబాద్ మున్సిపాలిటీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ప్రభంజనం సృష్టించింది, ప్రత్యర్థి పార్టీలకు ఏమాత్రం అవకాశం ఇవ్వకుండా మెజార్టీ స్థానాలను కైవసం చేసుకుని మున్సిపాలిటీపై కాంగ్రెస్ జెండాను ఎగరవేసింది, మొత్తం 15 వార్డులకు గాను కాంగ్రెస్ పార్టీ ఏకంగా 12 స్థానాల్లో ఘన విజయం సాధించింది, ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి తిరుగులేని ఆదరణ లభించింది, బిజెపి, బిఆర్ఎస్, ఫార్వర్డ్ బ్లాక్ పార్టీలు కేవలం ఒక్కో స్థానానికి పరిమితమయ్యాయి. సుల్తానాబాద్ కౌంటింగ్ కేంద్రం ను పెద్దపల్లి డిసిపి రామ్ రెడ్డి, ఏసిపి గజ్జి కృష్ణ లు సందర్శించారు, సుల్తానాబాద్ సిఐ సుబ్బారెడ్డి , ఎస్సై చంద్రకుమార్ ల ఆధ్వర్యంలో భారీ పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు, కౌంటింగ్ ప్రశాంతంగా జరిగింది.

# పెబ్బేరులో 3వ వార్డ్‌లో బిఆర్ఎస్ విజయం

**టీ మీడియా, ఫిబ్రవరి 13 ,పెబ్బేరు :**

శుక్రవారం పెబ్బేరు మున్సిపాలిటీ ఎన్నికల్లో బి ఆర్ఎస్ మరో వార్డు నూతన ఖాతాలో వేసుకుంది మూడో వార్డు కౌన్సిలర్ అభ్యర్థిగా పోటీ చేసిన హరి శంకర్ నాయుడు ఘన విజయం సాధించారు ఉత్కంఠంగా సాగిన ఈ పోరులో తన సమీప ప్రత్యర్థి పై 113 ఓట్లు ఆధిక్యంతో గెలుపొందారు ఈ గెలుపు తో బి ఆర్ ఎస్ శ్రేణులు లెక్కింపుకేంద్రం వెలుపల పెద్ద ఎత్తున బాణా సంచాలతో సంబరాలు అంబరాన్ని అంటాయి.




# వ్యవసాయ సంఘాల నాయకులతో రాహుల్ సమావేశం

**టీ మీడియా, ఫిబ్రవరి 13,న్యూఢిల్లీ:**




ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ శుక్రవారం పార్లమెంట్ హౌస్ కాంప్లెక్స్‌లో దేశవ్యాప్తంగా ఉన్న రైతు సంఘాల నాయకులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా భారత్-అమెరికామధ్యంతర వాణిజ్య ఒప్పందాన్ని వ్యతిరేకించడానికి, రైతులు, వ్యవసాయ కార్మికుల జీవనోపాధిని కాపాడటానికి దేశవ్యాప్తంగా ఉద్యమం చేపట్టాల్సిన అవసరం గురించి చర్చించారు. సమావేశంలో, వ్యవసాయ సంఘాల నాయకులు భారతదేశం-అమెరికా వాణిజ్య ఒప్పందాన్ని వ్యతిరేకించారు. మొక్కజొన్న, సోయాబీన్, పత్తి, పండ్లు, గింజల రైతుల జీవనోపాధి పట్ల తమ తీవ్ర ఆందోళనను వ్యక్తం చేశారని కాంగ్రెస్ తెలిపింది. ఈ వాణిజ్య ఒప్పందం వ్యవసాయ దిగుమతులకు తలుపులు తెరిచిందని, త్వరలో అనేక ఇతర పంటలు కూడా వస్తాయని రాహుల్ గాంధీ పేర్కొన్నారు.

# ప్రభుత్వ పాలనకు ప్రజా తీర్పే నిదర్శనం!

- **కల్వకుర్తి, నాగర్ కర్నూల్, కొల్లాపూర్లో విజయోత్సవ ర్యాలీలు**

**టీ మీడియా, ఫిబ్రవరి 13,నాగర్ కర్నూల్:**



మున్సిపల్ ఎన్నికల్లో ప్రజలు కాంగ్రెస్ పార్టీకి ఘన విజయం అందించారని, ఈ ఫలితాలు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలో నడుస్తున్న ప్రజా ప్రభుత్వ పనితీరుకు నిదర్శనమని పర్యాటక, సాంస్కృతిక, ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు పేర్కొన్నారు. కొల్లాపూర్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రజా సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలపై ప్రజలు విశ్వాసం వ్యక్తం చేశారని తెలిపారు. ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ తెలంగాణను అన్ని రంగాల్లో ముందుకు తీసుకెళ్తామని హామీ ఇచ్చారు.ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా వ్యాప్తంగా అత్యధిక స్థానాలు గెలుచుకోవడం ప్రభుత్వంపై ప్రజల సంతృప్తిని ప్రతిబింబిస్తోందన్నారు. కొల్లాపూర్ మున్సిపాలిటీలో మొత్తం 19 స్థానాలకు గాను 16 స్థానాలు కాంగ్రెస్ పార్టీ సాధించడం పార్టీ శ్రేణుల సమిష్టి కృషి ఫలితమని చెప్పారు. నాగర్ కర్నూల్ మున్సిపాలిటీలో 24 వార్డులకు గాను 18 వార్డుల్లో కాంగ్రెస్ పార్టీ విజయకేతనం ఎగురవేసింది మరో ఆరు స్థానాల్లో బిఆర్ఎస్ పార్టీ విజయం సాధించింది. కల్వకుర్తి మున్సిపాలిలో మొత్తం 22 వార్డుల గాను కాంగ్రెస్ 13 స్థానాల్లో విజయం సాధించగా బిజెపి 5 స్థానాలు, బిఆర్ఎస్ మూడు స్థానాలు మరో ఇండిపెండెంట్ అభ్యర్థి విజయం సాధించాడు. ప్రతిపక్షాల విమర్శలను ప్రజలు తిరస్కరించారని, తమ తీర్పుతో వారికి గుణపాఠం చెప్పారని మంత్రి జూపల్లి కృష్ణారావు, ఎమ్మెల్సీ కూచుకుల్ల దామోదర్ రెడ్డి, ఎమ్మెల్యేలు కూచుకుల్ల రాజేష్ రెడ్డి, కసిరెడ్డి నారాయణరెడ్డిలు వేరువేరుగా వ్యాఖ్యానించారు. ఈ విజయోత్సాహం రాబోయే ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల్లో కూడా కొనసాగుతుందని వారు విశ్వాసం వ్యక్తం చేశారు. మూడు మున్సిపాలిటీలలో చైర్మన్ స్థానానికి సరిపడే మెజారిటీని కాంగ్రెస్ పార్టీ సాధించుకుంది.

# క్యాంపు రాజకీయాలు షురూ

- అభ్యర్థులకు ఎస్ఈసీ హెచ్చరికలు జారీ




**టీ మీడియా, ఫిబ్రవరి 13,హైదరాబాద్ బ్యూరో:**

పురపోరులో క్యాంపు రాజకీయాలపై రాష్ట్ర ఎన్నికల సంఘం అప్రమత్తమైంది. కలెక్టర్లు, మున్సిపల్ కమిషనర్లు, జిల్లాల ఎన్నికల అధికారులకు ఎస్ఈసీ మార్గదర్శకాలు జారీ చేసింది. ఈ నెల 16న ఛైర్‌పర్సన్లు, మేయర్ల ఎన్నిక పూర్తయ్యే ఎన్నికల కోడ్ అమల్లోనే ఉంటుందని తెలంగాణ రాష్ట్ర ఎన్నికల సంఘం స్పష్టం చేసింది. ముగ్గురికి మించి కలిసి ఉండరాదని, ఎన్నికల కోడ్‌కు విరుద్ధంగా బస్సుల్లో వెళ్లరాదని తెలిపింది. ఎన్నికైన కౌన్సిలర్లు, కార్పొరేటర్లు ఎన్నికల నియమావళికి కట్టుబడి ఉంటామని డిక్లరేషన్ ఇవ్వాలని ఆదేశాలు జారీ చేసింది.

**ఇండిపెండెంట్లకు, ఇతర పార్టీల అభ్యర్థులకు గాలం**

తెలంగాణ రాష్ట్రంలో మున్సిపల్ ఎన్నికల ఓట్ల లెక్కింపు కొనసాగుతోంది. ఫలితాలు వెలువడుతున్నాయి. దీంతో మున్సిపల్ ఎన్నికల్లో క్యాంపు రాజకీయాలపై రాష్ట్ర ఎన్నికల సంఘం అప్రమత్తమైంది. ఎన్నికైన కౌన్సిలర్లు, కార్పొరేటర్లు ఈ నెల 16వ తేదీ ఉదయం 11 గంటలకు ప్రమాణ స్వీకారం చేయనున్నారు. అదే రోజు మధ్యాహ్నం 12.30 గంటలకు మున్సిపాలిటీల్లో ఛైర్‌పర్సన్, వైస్ ఛైర్‌పర్సన్, కార్పొరేషన్లలో మేయర్, డిప్యూటీ మేయర్ ఎన్నిక జరగనుంది. దీంతో క్యాంపు రాజకీయాలు జోరుగా సాగుతున్నాయి. విజేతలను ఆయా పార్టీలు వివిధ ప్రాంతాలకు తరలిస్తున్నారు. కౌన్సిలర్లు, కార్పొరేటర్లు చేజారకుండా రాజకీయ పార్టీలు జాగ్రత్త పడుతున్నాయి. పలు చోట్ల ఇండిపెండెంట్లకు, ఇతర పార్టీల అభ్యర్థులకు గాలం వేస్తున్నారు.విజేతలు డిక్లరేషన్ ఇవ్వాలి : ఈ పరిస్థితులపై అప్రమత్తమైన తెలంగాణ రాష్ట్ర ఎన్నికల సంఘం కలెక్టర్లు, మున్సిపల్ కమిషనర్లు, జిల్లాల ఎన్నికల అధికారులకు మార్గదర్శకాలు జారీ చేసింది. నిఘా, తనిఖీల బృందాలను మరింత అప్రమత్తం చేయాలని ఆదేశాలు జారీ చేసింది. ఈ నెల 16న ఛైర్‌పర్సన్లు, మేయర్ల ఎన్నికలు ముగిసే వరకు ఎన్నికల కోడ్ అమల్లో ఉంటుందని ఎస్ఈసీ స్పష్టం చేసింది. ఎన్నిక ధ్రువపత్రం స్వయంగా విజేతలకే అందచేయాలని తెలిపింది. ఎన్నికల కోడ్‌కు కట్టుబడి ఉంటామని విజేతలు డిక్లరేషన్ ఇవ్వాలని ఆదేశించింది. డిక్లరేషన్ నమూనాను ఎన్నికల అధికారులకు ఎస్ఈసీ పంపించింది.

**కోడ్ ఉల్లంఘిస్తే విజేతలపై చర్యలు**

బీఎన్ఎస్ఎస్ 163 సెక్షన్ అమలులో ఉంటుందని ముగ్గురికి మించి గుంపుగా ఉండరాదని రాష్ట్ర ఎన్నికల సంఘం తెలిపింది. ముందస్తు అనుమతి లేకుండా ఎన్నికల కోడ్ ఉల్లంఘించేలా ప్రైవేట్, టూరిస్టు బస్సుల్లో వెళ్లవద్దని పేర్కొంది. ఎన్నికల కోడ్ ఉల్లంఘించిన విజేతలు, పార్టీలకు వెంటనే నోటీసు ఇవ్వాలని జిల్లాల అధికారులను ఎస్ఈసీ ఆదేశించింది. కోడ్ ఉల్లంఘిస్తే డిక్లరేషన్, ఎన్నికల నిబంధనల మేరకు విజేతలపై చర్యలు తీసుకోవాలని స్పష్టం చేసింది. ఎప్పటికప్పుడు నివేదికలు పంపించాలని ఎస్ఈసీ తెలిపింది.

# అభివృద్ధి పనులకు ప్రజలు సహకరించాలి

- పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి



**టీ మీడియా, ఫిబ్రవరి 13, హనుమకొండ :**

వరంగల్ పశ్చిమ నియోజకవర్గ పరిధిలో అభివృద్ధి పనులకు శుక్రవారం 60వ డివిజన్ టీచర్స్ కాలనీ ఫేజ్-2లో రూ.115.00 లక్షల వ్యయంతో నిర్మించిన అంతర్గత సీసీ రోడ్డును, శ్రీ అభయాంజనేయ--శ్రీ స్ఫటిక రాజరాజేశ్వర స్వామి క్షేత్ర ఆర్చిని, ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొని, ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పశ్చిమ నియోజకవర్గ ప్రజలు తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకునే బాధ్యత తనపై ఉందన్నారు. రాజకీయ పార్టీలకు అతీతంగా ప్రతి డివిజన్‌ను సమానంగా అభివృద్ధి చేయడమే తన లక్ష్యమని స్పష్టం చేశారు. అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టే సమయంలో కొన్ని చోట్ల ఆటంకాలు ఎదురయ్యే పరిస్థితులు వస్తాయని, అలాంటి సందర్భాల్లో ప్రజలు తమ వంతు బాధ్యతగా సహకరించాలని కోరారు. అభివృద్ధి పనుల వల్ల నష్టం జరిగిన వారికి వీలైనంత మేర న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.రాజకీయాలకు అతీతంగా జరగాల్సిన అభివృద్ధి కార్యక్రమాలను స్వార్ధ రాజకీయ ప్రయోజనాల కోసం ప్రజలను తప్పుదోవ పట్టించడం సరికాదని ఆయన ఎద్దేవా చేశారు. ఎన్నికల సమయంలో రాజకీయాలు చేయవచ్చని, కానీ అభివృద్ధి పనుల్లో ప్రజలు సూచనలు, సలహాలు ఇవ్వాలని కోరారు. రోడ్ల నిర్మాణం, రోడ్ల వెడల్పు వంటి అంశాల్లో పక్కా జిల్లాలతో పోల్చుకుంటే మన ప్రాంతం ఇంకా వెనుకబడి ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజలు ఇచ్చిన అవకాశాన్ని ఓటు బ్యాంకు రాజకీయాలకు అతీతంగా వినియోగించి అభివృద్ధి చేయడమే తమ సంకల్పమని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ దాస్యం అభినవ్ భాస్కర్, మాజీ కార్పొరేటర్ ఎనుకొంటి నాగరాజు, డివిజన్ అధ్యక్షులు ఏనుకొంటి పున్నం చందర్, తాళ్లపల్లి సుధాకర్, కాంగ్రెస్ శ్రేణులు మేరీ, పిట్టల వంశీ, మిడిదొడ్డి శేఖర్, యుగేందర్, బిజెపి డివిజన్ అధ్యక్షుడు రోకుల సతీష్, నాయకులు నాగపురి అశోక్, రామ్ రాజ్, యాదగిరి, ఆలయ కమిటీ అధ్యక్షులు శేషగిరిరావు, కాలనీవాసులు వెంకటరాజ్యం, చక్రధర్ స్వామి, నారాయణస్వామి అధికారులు ఈ.ఈ రవి కుమార్, డీ.ఈ సారంగం తదితరులు పాల్గొన్నారు.

# 4వ వార్డ్‌లో కాంగ్రెస్ పార్టీ విజయం



**టీ మీడియా, ఫిబ్రవరి 13 పెబ్బేరు:**

శుక్రవారం పెబ్బేరు మున్సిపల్ లోని ఎన్నికల ఫలితాల్లో కాంగ్రెస్ అభ్యర్థి అయిన జమ్ములమ్మ విజయకేతనం ఎగురవేశారు నాలుగవ వార్డులో తన సమీప ప్రత్యర్థి పై 78 ఓట్ల తేడాతో విజయం సాధించారు ఈ విజయం తో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు లెక్కింపుకేంద్రం వెలుపల బాణా సంచాలతో సంబరాలు నిర్వహించారు పోలీసులు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు.

## పెబ్బేరు మున్సిపాలిటీ లో విజేతలు



**టీ మీడియా, ఫిబ్రవరి 13, పెబ్బేరు:**

పెబ్బేరు మున్సిపాలిటీ పరిధిలో ఓటరు దేవుళ్ళు ఓటు వేస్తె గెలుపొందిన అభ్యర్థుల జాబితా 1వ వార్డు బి ఆర్ ఎస్ అభ్యర్థి ఎద్దుల కరుణ శ్రీ సాయినాథ్ 312 ఓట్ల మెజారిటీ 2 వవార్డ్ కాంగ్రెస్ అభ్యర్థి సుమిత్రా ఎల్లరెడ్డి 293 ఓట్ల మెజారిటీ 3వ వార్డ్ బి ఆర్ ఎస్ అభ్యర్థి హరి శంకర్ నాయుడు 113 ఓట్ల మెజారిటి 4వ వార్డ్ కాంగ్రెస్ అభ్యర్థి దాసరి జమ్ములమ్మ 78ఓట్ల మెజారిటీ 5వ వార్డ్ కాంగ్రెస్ అభ్యర్థి భాగ్యలక్ష్మి 14ఓట్ల స్వల్ప తేడాతో విజయం 6వ వార్డ్ కాంగ్రెస్ అభ్యర్థి తాటి కొండ క్రిష్ణ 218 ఓట్ల మెజారిటీ 7 వార్డ్ కాంగ్రెస్ అభ్యర్థి శివ సాయి 142 ఓట్ల మెజారిటీ 8వ వార్డ్ బి ఆర్ ఎస్ పార్టీ అభ్యర్థి శివ ప్రసాద్ రెడ్డి 104 ఓట్ల మెజారిటీ 9వ వార్డు కాంగ్రెస్ అభ్యర్థి అక్కి శ్రీనివాస్ గౌడ్ 141 ఓట్ల మెజారిటీ 10 వ వార్డ్ బి ఆర్ ఎస్ పార్టీ అభ్యర్థి మన్నెం 218ఓట్ల మెజారిటీ 11 వ వార్డు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పర్వీన్ షకీల్ 91 ఓట్ల మెజారిటీ 12 వ వార్డు బి ఆర్ ఎస్ పార్టీ అభ్యర్థి సౌజన్య 361 ఓట్ల మెజారిటీ తో విజయం సాధించారు ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ 7 సీట్లు బి ఆర్ ఎస్ 5సీట్ల తో ఉన్నాయి.

## బిఆర్ఎస్ అభ్యర్థి కరుణ శ్రీ సాయినాథ్ విజయం



**టీ మీడియా,ఫిబ్రవరి 13 ,పెబ్బేరు:**

శుక్రవారం పెబ్బేరు మున్సిపాలిటీ ఎన్నికల్లో ఒకటవ వార్డు కౌన్సిలర్ అభ్యర్థిగా బి ఆర్ ఎస్ నుండి కరుణ శ్రీ పోటీచేయగా తన సమీప ప్రత్యర్థి పై 312ఓట్ల ఆధిక్యంతో గెలుపొందారు బి ఆర్ ఎస్ శ్రేణులు లెక్కింపు కేంద్రం వద్ద పెద్ద ఎత్తున బాణా సంచాలతో సంబరాలు నిర్వహించారు పోలీసులు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా బందోబస్తు తో ఉన్నారు.

## 2 వ వార్డ్ లో సుమిత్ర కాంగ్రెస్ పార్టీ ఘనవిజయం



**టీ మీడియా, ఫిబ్రవరి 13, పెబ్బేరు:**

శుక్రవారంపెబ్బేరు మున్సిపాలిటీ ఎన్నికల్లో కాంగ్రెస్ మరో స్థానాన్ని తన ఖాతాలో వేసుకుంది రెండో వార్డ్ కౌన్సిలర్ అభ్యర్థిగా పోటీ చేసిన సుమిత్ర ఎల్లారెడ్డి బారి మెజారిటీతో విజయం సాధించారు హోరా హోరీగా సాగిన పోరులో తన సమీప ప్రత్యర్థి పై 293 ఓట్లు ఆధిక్యంతో గెలుపొందారు. కాంగ్రెస్ శ్రేణులు సంబరాలు నిర్వహించారు.



## ఎల్లంపేట గడ్డ.. బీఆర్ఎస్ కు ఎదురులేని జీవగడ్డ

- జవహర్ నగర్ నాయకుల సంబురాలు

**టీ మీడియా, ఫిబ్రవరి 13, జవహర్ నగర్:**

తెలంగాణ రాష్ట్రంలోని ఎల్లంపేట మున్సిపాలిటీలో బిఆర్ఎస్ అభ్యర్థులు సత్తాచాటి ఎదురులేని గెలుపును సాధించారు. ఈ మేరకు శుక్రవారం వెలువడిన మున్సిపల్ ఎన్నికల ఫలితాల్లో ఎల్లంపేటలో పోటీ చేసిన బిఆర్ఎస్ అభ్యర్థులు విజయం సాధించడంతో జవహర్ నగర్ నాయకులు సంబరాలు చేసుకున్నారు.ఈ సందర్భంగా జవహర్ నగర్ మాజీ మేయర్ మేకల కావ్య మాట్లాడుతూ మున్సిపల్ ఎన్నికలలో బిఆర్ఎస్ ప్రభంజనం సృష్టించిందని ప్రజల్లో ఆదరణ తగ్గలేదు అనేందుకు ఈ ఎన్నికలే నిదర్శనం అన్నారు. గత 10 ఏండ్ల లో మాజీ సీఎం కేసీఆర్, మాజీ మంత్రి ఎమ్మెల్యే మల్లారెడ్డి, మేడ్చల్ ను అభివృద్ధి పథంలోకి నడిపించారని బిఆర్ఎస్ చేసిన ప్రగతి పనులకు, సంక్షేమానికి, ప్రజలు పట్టం కట్టారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ సంగీత రాజశేఖర్, పల్లపు రవి, ఉద్యమకారుల ఫోరం జవహర్ నగర్ అధ్యక్షుడు సుధాకర్ చారి, మాజీ కోఆప్షన్ సభ్యురాలు శోభా రెడ్డి, నాయకులు మహేష్, కాసిం తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## హాస్టల్‌లో నిద్రిస్తున్న బాలికలపై ఎలుకల దాడి

**టీ మీడియా, ఫిబ్రవరి 13, కొండూరు:**



ఎన్టీఆర్ జిల్లా ఏ కొండూరు మండలం కొండూరు పరిధిలో ఉన్న కస్తూరిబా గాంధీ బాలికల హాస్టల్‌లో రాత్రి నిద్రపోతున్న సమయంలో బాలికలపై ఒక్కసారిగా ఎలుకలు దాడి చేశాయి. చేతులు, కాళ్లు, ముఖంపై కొరికేయడంతో బాలికలు భయంతో కేకలు వేశారు. దీంతో హాస్టల్ అంతా అలజడి నెలకొంది. బాలికల అరుపులు విన్న ఉపాధ్యాయులు, సిబ్బంది వెంటనే అక్కడికి చేరుకొని ఎలుకలను తరిమికొట్టి పరిస్థితిని అదుపులోకి తీసుకువచ్చారు. ఈ దాడిలో మొత్తం 11 మంది బాలికలకు గాయాలయ్యాయి. కొందరికి రక్తం కూడా రావడంతో హుటాహుటిన సమీప ఆసుపత్రికి తరలించి చికిత్స అందించారు. ప్రస్తుతం వారి ఆరోగ్యం నిలకడగా ఉన్నట్లు వైద్యులు తెలిపారు.ఈ విషయం జిల్లా అధికారుల దృష్టికి రావడంతో జిల్లా కలెక్టర్ లక్ష్మీశా వెంటనే స్పందించారు. హాస్టల్లో అపరిశుభ్రత, భద్రత చర్యలపై సమగ్ర విచారణ చేపట్టాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఎలుకల సమస్య ఎలా వచ్చింది? నిర్వహణలో ఎలాంటి లోపాలు ఉన్నాయన్న అంశాలపై నివేదిక ఇవ్వాలని అధికారులను సూచించారు. ప్రభుత్వ నివాస పాఠశాలలో విద్యార్థులు సురక్షితంగా ఉండాల్సిన చోట ఇలాంటి ఘటన జరగటం తల్లిదండ్రుల్లో తీవ్ర ఆందోళన కలిగిస్తుంది చిన్నారుల భద్రతపై కఠిన చర్యలు తీసుకోవాలని హాస్టల్ పరిసరాల్లో శానిటేషన్ మెరుగుపరచాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.



## 75 శాతం మున్సిపాలిటీలు కాంగ్రెస్ కైవసం

- పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్

**టీ మీడియా, ఫిబ్రవరి 13,హైదరాబాద్ బ్యూరో :**

మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ ఘనవిజయం సాధించింది. మెజారిటీ మున్సిపాలిటీలు, కార్పొరేషన్లలో కాంగ్రెస్ గెలుపొందిన క్రమంలో పార్టీ శ్రేణులు సంబరాల్లో మునిగిపోయారు. ఈ క్రమంలో శుక్రవారం నిజామాబాద్ పార్టీ ఆఫీసులో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ కీలక వ్యాఖ్యలు చేశారు పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్. తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ కార్యక్రమాలు ప్రజలకు చేరాయని.. అందుకే మున్సిపల్ ఎన్నికల్లో 75 శాతం స్థానాలు కాంగ్రెస్ కైవసం చేసుకుందని అన్నారు.మొన్నటి సర్పంచ్ ఎన్నికల్లో గెలిపించిన ప్రజలు మళ్ళీ ఈ ఎన్నికల్లోనూ గెలిపించారని..మంత్రులు, నేతలు, కార్యకర్తల కృషితో 75 శాతం మున్సిపల్ ఎన్నికల్లో గెలిచామని అన్నారు. ప్రతిపక్షం ఎన్ని విమర్శలు, వెటకారాలు మాట్లాడిన ప్రజలు కాంగ్రెస్ ని ఆదరించారని అన్నారు. బిజెపి, బిఆరెస్, ఇంకా అన్నీ పార్టీలు కలిసి కనీసం 25 శాతం కూడా గెలవలేదని ఎద్దేవా చేశారు మహేష్ కుమార్ గౌడ్. నిజామాబాద్, కరీంనగర్ కార్పొరేషన్లో మత విద్వేషాలు రెచ్చగొట్టి బిజెపి, ఎంఐఎం పార్టీలు లబ్దిపొందాయని అన్నారు.ఎం రేవంత్, మంత్రులు కలిసి ప్రజల కోరికలు నెరవేర్చేలా పాలిస్తున్నామని అన్నారు. సన్నబియ్యం, ఉచిత బస్సు, కరెంట్ ప్రజలకు అందుతున్నాయని..వచ్చే జీహెచ్ఎంసి ఎన్నికల్లోనూ గెలుస్తామని ధీమా వ్యక్తం చేశారు. రానున్న రోజుల్లో జరిగే ఎంపిటిసి, జెడ్పిటిసి ఎన్నికల్లో కూడా గెలుస్తాంమని అన్నారు.వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో గెలిచి రెండో సారి అధికారంలోకి వస్తామని..నిజామాబాద్ కార్పొరేషన్ లో 28 సీట్లు గెలుస్తామని ఆశించాం.. కానీ అలా జరగలేదని అన్నారు. ఎన్నికల్లో ఎంఐఎంకి దూరంగా ఉన్నామని.. అభివృద్ధి కోసం ఏదయినా కఠిన నిర్ణయం తీసుకుంటామని స్పష్టం చేశారు మహేష్ కుమార్ గౌడ్.

## ఎమ్మెల్యేను కలిసిన బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు

**టీ మీడియాఫిబ్రవరి 13పెబ్బేరు**



శుక్రవారంపెబ్బేరు మున్సిపాలిటీ ఎన్నికల్లో 9వ వార్డు కౌన్సిలర్ గా ఎన్నికైన అగ్గి శ్రీనివాస్ గౌడ్ ఎమ్మెల్యే తూడి మెగా రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిశారు .ఎమ్మెల్యే ఆయనకు శాలువా కప్పి శుభాకాంక్షలు తెలిపారు పెబ్బేరు మున్సిపాలిటీ నీ కాంగ్రెస్ కైవసం చేసుకోవడంపై హర్షం వ్యక్తం చేస్తూ ఓటర్లకు కృతజ్ఞతలు తెలిపారు పెబ్బేరు పట్టణాన్నిఅన్ని రకాలుగా అభివృద్ధి చేసేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు.

## స్టాలిన్ సంక్షేమ అస్త్రం

(మొదటిపేజీ తరువాయి..)

మార్చి, ఏప్రిల్ నెలలకు సంబంధించిన రూ.1,000 చొప్పున మూడు నెలల సాయాన్ని ముందుగానే అడ్వాన్స్‌గా ఇచ్చారు. అంటే రూ.3,000 మొత్తాన్ని ఒకేసారి జమ చేశారు. దీనికి అదనంగా సమ్మర్ స్పెషల్ ప్యాకేజ్ పేరుతో మరో రూ.2,000 అందించారు. దీంతో ఒక్కో మహిళ ఖాతాలో రూ.5,000 చేరింది. మొత్తం ఖర్చు రూ.6,500 కోట్లకు పైగానే ఉంటుందని అంచనా.

**ఎలాంటి అంతరాయం లేకుండా!**

ఆ విషయాన్ని స్వయంగా స్టాలిన్ సోషల్ మీడియా వేదిక ఎక్స్ ద్వారా ప్రకటించారు. మహిళలకు ఇచ్చిన హామీని ఎట్టి పరిస్థితుల్లోనూ నిలబెట్టుకుంటామని స్పష్టం చేశారు. ఎన్నికలను కారణంగా చూపిస్తూ ఈ గ్రాంట్‌ను నిలిపివేయాలనే ప్రయత్నాలు జరుగుతున్నాయని, కానీ తమ ప్రభుత్వం ముందస్తు చర్యలతో లబ్ధిదారులకు ఎలాంటి అంతరాయం కలగకుండా చూసిందన్నారు.

**ఎవరిన్ని చేసినా వెనక్కి తగ్గను**

"మహిళల హక్కుల గ్రాంట్ నా వాగ్దానం. ఎవరైనా అడ్డంకులు సృష్టించినా వెనక్కి తగ్గను. మా ద్రావిడియన్ మోడల్ ప్రభుత్వం ఎప్పుడూ ప్రజల పక్షాన నిలుస్తుంది. మూడు నెలల సాయాన్ని ముందుగానే జమ చేసి మహిళలకు భరోసా ఇచ్చాం" అని స్టాలిన్ పేర్కొన్నారు. మహిళల మద్దతుతో మళ్లీ అధికారంలోకి వస్తామని ధీమా వ్యక్తం చేశారు. అంతేకాకుండా, భవిష్యత్ ప్రణాళికలపైనా స్పష్టత ఇచ్చారు. ప్రస్తుతం నెలకు అందిస్తున్న రూ.1,000 మహిళా సాయాన్ని ద్రవిడియన్ మోడల్ 2.0లో భాగంగా రూ.2,000కు పెంచుతామని ప్రకటించారు. ఇది తమిళనాడు మహిళలకు ఇచ్చే మరో పెద్ద హామీగా పేర్కొన్నారు.దీంతో మహిళా వర్గాల్లో ప్రభుత్వంపై సానుకూల స్పందన కనిపిస్తోంది. గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో ఈ పథకం మంచి ఆదరణ పొందుతోంది. గృహిణులు, పేద మహిళలు, ఒంటరి మహిళలకు ఈ డబ్బు రోజువారీ అవసరాలకు ఎంతో ఉపయోగపడుతోందని లబ్ధిదారులు చెబుతున్నారు. ఒకేసారి రూ.5,000 రావడంతో కుటుంబ ఖర్చులు తీర్చుకోవడానికి సాయం అవుతుందని ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

**హామీల జోరు పెంచుతున్న ప్రతిపక్షాలు**

ఇదిలా ఉంటే ప్రతిపక్షాలు కూడా ఎన్నికల బరిలో హామీల జోరు పెంచుతున్నాయి. ముఖ్యంగా అన్నాడీఎంకే తమ ఎన్నికల ప్రణాళికలో ఐదు కీలక హామీలను ప్రకటించింది. సామాజిక భద్రతా పెన్షన్లను ప్రస్తుతం ఉన్న రూ.1,200 నుంచి రూ.2,000కు పెంచుతామని తెలిపింది. వృద్ధులు, వితంతువులు, పెళ్లి కాని మహిళలు, భర్త విడిచిపెట్టిన మహిళలు, దివ్యాంగులు, ట్రాన్స్‌జెండర్‌లకు ఈ పెన్షన్ వర్తింపజేస్తామని వెల్లడించింది.దీంతో అధికార, ప్రతిపక్ష పార్టీల మధ్య సంక్షేమ హామీల పోటీ తీవ్రంగా కనిపిస్తోంది. మహిళలే కీలక ఓటు బ్యాంక్‌గా మారిన నేపథ్యంలో అన్ని పార్టీలు వారిని ఆకట్టుకునే ప్రయత్నం చేస్తున్నాయి. రాజకీయ విశ్లేషకుల అభిప్రాయం ప్రకారం, నేరుగా ఖాతాల్లో నగదు జమ చేసే పథకాలు ఓటర్లపై ఎక్కువ ప్రభావం చూపే అవకాశం ఉంది. మొత్తానికి, తమిళనాడులో ఎన్నికల సమయం దగ్గరపడుతున్న కొద్దీ సంక్షేమ రాజకీయం మరింత వేడెక్కుతోంది. స్టాలిన్ తీసుకున్న ముందస్తు నగదు పంపిణీ నిర్ణయం మహిళా ఓటర్ల మనసును గెలుచుకుంటుందా? ప్రతిపక్ష హామీలు ఎంతవరకు ప్రభావం చూపుతాయి? అన్నది ఎన్నికల ఫలితాల వరకూ ఆసక్తిగా మారింది.

# మున్సిపల్ పోరులో హస్తం హవా

(మొదటిపేజీ తరువాయి...)

మిగతా రెండు స్థానాల్లో కాంగ్రెస్, బీఆర్ఎస్ ఒక్కో స్థానాన్ని గెలుచుకున్నాయి. మెదక్? జిల్లా రామాయంపేట మున్సిపాలిటీ 24, 26 వార్డుల నుంచి పోటీ చేసిన భార్యాభర్తలైన కాంగ్రెస్ అభ్యర్థులు విజయం సాధించారు.

**టీడీపీ అభ్యర్థి గెలుపు**

ఖమ్మం జిల్లా మధిర మున్సిపాలిటీలోని 10వ వార్డులో టీడీపీ అభ్యర్థి బోడేపూడి రేవతి జయకేతనం ఎగురవేశారు. బీఆర్ఎస్ అభ్యర్థి పెదపూడి సుధాకర్‌పై ఆమె విజయం సాధించారు. సంగారెడ్డి జిల్లా రామాయంపేట మున్సిపాలిటీ 24, 26 వార్డుల నుంచి పోటీ చేసిన భార్యాభర్తలైన కాంగ్రెస్ అభ్యర్థులు విజయం సాధించారు.

**వడ్డేపల్లి మున్సిపాలిటీ ఫార్వర్డ్ బ్లాక్ కైవసం**

జోగులాంబ గద్వాల జిల్లా వడ్డేపల్లి మున్సిపాలిటీని ఫార్వర్డ్ బ్లాక్(సింహం గుర్తు) కైవసం చేసుకుంది. మొత్తం 10 వార్డుల్లో ఎనిమిది చోట్ల ఫార్వర్డ్ బ్లాక్ తరఫున బరిలోకి దిగిన అభ్యర్థులు జయకేతనం ఎగురవేశారు. మిగతా రెండు స్థానాల్లో కాంగ్రెస్, బీఆర్ఎస్ ఒక్కో స్థానాన్ని గెలుచుకున్నాయి.

ఆసక్తికర ఫలితాలు అ నల్గొండ జిల్లా చిట్యాల మున్సిపాలిటీలోని ఒకటో వార్డులో ఊహించని విధంగా ట్రాన్‌జెండర్ గెలుపొందారు. స్వతంత్ర అభ్యర్థిగా బరిలోకి దిగిన నాగిళ్ల కావేరి సుధాకర్ 102 ఓట్ల మెజార్టీతో విజయఢంకా మోగించారు. సంగారెడ్డి జిల్లాలోని రామాయంపేట మున్సిపాలిటీలో కాంగ్రెస్ పార్టీ తరఫున పోటీచేసిన భార్యభర్తలు 24, 26 వార్డుల నుంచి విజయం సాధించారు.మంచిర్యాలలోని మొత్తం 60 డివిజన్లలో కాంగ్రెస్ పార్టీ ఏకంగా 44 డివిజన్లను కైవసం చేసుకుంది. బీఆర్ఎస్ 08, బీజేపీ 04 స్థానాలకు పరిమితం కాగా.. ఇతరులు 04 డివిజన్‌ను సొంతం చేసుకున్నారు.

**చాలా మున్సిపాలిటీల్లో హంగ్**

మహబూబ్‌నగర్ జిల్లా దేవరకద్రలో ఏ పార్టీకి మ్యాజిక్ ఫిగర్ రాలేదు. దేవరకద్రలో 12 వార్డులు ఉండగా కాంగ్రెస్ 6, బీఆర్ఎస్ 4, బీజేపీ 1, ఇతరులు 1 గెలుచుకున్నారు. మహబూబాబాద్ జిల్లా కెసముద్రం మున్సిపాలిటీలో ఏ పార్టీ ఆధిక్యం కనబర్చలేదు. 16 వార్డుల్లో కాంగ్రెస్ 8, బీఆర్ఎస్ 8 గెలుచుకున్నాయి. సంగారెడ్డి జిల్లా కోహీర్ మున్సిపాలిటీలో మొత్తం 16 వార్డులకు గాను కాంగ్రెస్ 8, బీఆర్ఎస్ 5 చోట్ల విజయం సాధించాయి. బీజేపీ, ఎంఐఎం, స్వతంత్ర అభ్యర్థి ఒక్కో చోట గెలిచారు.

**క్యాతనపల్లిలోనూ అదే పరిస్థితి**

మంచిర్యాల జిల్లా క్యాతనపల్లి మున్సిపాలిటీలో మ్యాజిక్ ఫిగర్ ఏ పార్టీకి దక్కలేదు. క్యాతనపల్లిలో 22 వార్డులు ఉండగా కాంగ్రెస్ 7, బీఆర్ఎస్ 10, బీజేపీ 1, ఇతరులు 4 గెలుచుకున్నారు. వనపర్తి జిల్లా అమరచింతల మున్సిపాలిటీలోనూ మ్యాజిక్ ఫిగర్‌ను ఏ పార్టీ దాటలేదు. 10 వార్డుల్లో కాంగ్రెస్ 3, బీఆర్ఎస్ 3, బీజేపీ 3, ఇతరులు 1 చోట విజయం సాధించారు. ఆసిఫాబాద్ మున్సిపాలిటీలో హంగ్? ఏర్పడింది. 20 వార్డుల్లో బీఆర్ఎస్ 9, కాంగ్రెస్ 7, ఇతరులు 4 చోట్ల గెలుపోందారు. మహబూబాబాద్ జిల్లా కేసముద్రం మున్సిపాలిటీలో హంగ్? ఏర్పడింది. 16 వార్డుల్లో కాంగ్రెస్ 8, బీఆర్ఎస్ 8 స్థానాలు దక్కించుకున్నాయి.

మున్సిపాలిటీలు - 116

కాంగ్రెస్ 83,బిఆర్ఎస్ 15,బిజెపి 02,ఇతరులు 01 , కార్పొరేషన్లు : 7కాంగ్రెస్ 5,బిఆర్ఎస్ 0బిజెపి 2.

## లోక్‌సభ, రాజ్యసభ వాయిదా

(మొదటిపేజీ తరువాయి...)

పూరీకి వ్యతిరేకంగా నిరసన ప్రదర్శన నిర్వహించారు విపక్ష పార్టీ ఎంపీలు. ఎప్‌స్టీన్‌తో సంబంధాలు ఉన్నట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న హర్దీప్ సింగ్ పూరీ తక్షణమే తన మంత్రి పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ఈ నిరసన ప్రదర్శన సమయంలో విపక్ష ఎంపీలు పూరీకి వ్యతిరేకంగా ప్లకార్డులను ప్రదర్శించారు.

జనవరి 28న పార్లమెంట్ బడ్జెట్ సమావేశాలు ప్రారంభమయ్యాయి. సమావేశాల ప్రారంభమైన రోజే (జనవరి 28న) పార్లమెంట్ ఉభయ సభలను ఉద్దేశించి రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము ప్రసంగించారు. అలాగే జనవరి 29న ఆర్థిక సర్వేను కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ప్రవేశపెట్టారు. ఫిబ్రవరి 1న కేంద్ర బడ్జెట్‌ను ప్రవేశపెట్టారు. అయితే ఈ సమావేశాలు ప్రారంభం నుంచి వాడీవేడీగా జరిగాయి. జనవరి 28న ప్రారంభమైన పార్లమెంట్ బడ్జెట్ సమావేశాల తొలి దశ శుక్రవారంతో ముగియగా, రెండో దశ మార్చి 9న ప్రారంభం కానుంది. పార్లమెంట్ బడ్జెట్ సమావేశాల రెండో దశ ఏప్రిల్ 2తో ముగియనుంది.

**వాడీవేడీగా చర్చలు**

ఆర్మీ మాజీ చీఫ్ ఎంఎం నరవణె రాసిన పుస్తకం లోక్‌సభను కుదిపేసింది. ఈ బుక్‌ను కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ సభకు తీసుకొచ్చి అందులోని అంశాలను ప్రస్తావించారు. ఈ పుస్తకాన్ని ప్రధాని మోదీకి అందిస్తానంటూ రాహుల్ పేర్కొనడం సభలో గందరగోళం నెలకొంది. ప్రచురితం కాని పుస్తకంలోని అంశాలను సభలో ఎలా ప్రస్తావిస్తారని రాహుల్‌పై బీజేపీ మండిపడింది. రాహుల్ తీరును తప్పుపట్టింది.

**కుదిపేసిన ట్రేడ్ డీల్**

అలాగే భారత్- అమెరికా ట్రేడ్ డీల్ అంశం కూడా పార్లమెంట్‌ను కుదిపేసింది. ముఖ్యంలో లోక్‌సభలో రాహుల్ గాంధీ ఈ అంశాన్ని లెవనెత్తారు. ఈ డీల్ ద్వారా ప్రధాని మోదీ దేశాన్ని అమ్మేశారని ఆరోపించారు. అలాగే మోదీ అమెరికాకు సరెండర్ అయిపోయారని విమర్శించారు. ఈ వాణిజ్య ఒప్పందం వల్ల భారతీయ రైతులు తీవ్రంగా నష్టపోతారని ఆక్షేపించారు. ఎప్‌స్టీన్ ఫైల్స్ గురించి కూడా ప్రస్తావించారు.

**రాహుల్‌పై విరుచుకుపడ్డ బీజేపీ నాయకులు**

అయితే రాహుల్ వ్యాఖ్యలకు బీజేపీ నేతలు కౌంటర్ వేశారు. దేశాన్ని అమ్మింది కాంగ్రెస్ నేతృత్వంలోని యూపీయే సర్కారే తప్పిస్తే మోదీ కాదని కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ అన్నారు. ప్రపంచ వాణిజ్య సంస్థ (డబ్ల్యూటీఓ) వంటివాటికి పేదల, రైతుల ప్రయోజనాలను అమ్మేసింది కూడా హస్తం పార్టీయేనని ఆరోపించారు. దేశాన్ని అమ్మడానికి, కొనడానికి ఎవరూ సాహసం చేయలేరని, అలాంటివారు ఇంతవరకు పుట్టలేదన్నారు. మరోవైపు, దేశం అభివృద్ధిపథంలో ఉండడాన్ని కాంగ్రెస్ ఓర్చుకోలేకపోతోందని అందువల్లే ఆ పార్టీ నేతలు ఆధారాలు లేకుండా ప్రభుత్వంపై విమర్శలు చేస్తున్నారని కేంద్రమంత్రి కిరణ్ రిజిజు మండిపడ్డారు. అలాగే దేశాన్ని తప్పుదారి పట్టిస్తున్న రాహుల్‌పై 'సబ్‌స్టాంటివ్ మోషన్'ను ప్రవేశపెట్టానని బీజేపీ ఎంపీ నిశికాంత్ దూబే పేర్కొన్నారు.